
REGED NO N45
M 3313



ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కను శా. శ. ౧౮౬౭ పార్థివ సం, నిజచైత్ర శు. ౯ (౧౫-౩-౧౯౪౫ ఫ.) గురువారము ● సంచిక ౯౪

పాకిస్థానంతోకూడిన హిందూస్థానంతో ప్రపంచశాంతి యుండగలదా?

మహాత్మాగారి అభిప్రాయం

మహాత్మా గాంధీ "గాంధీగారి ప్రయత్నము తోడి ఉత్తర ప్రత్యుత్తరాలు" అనుపుస్తకానికి పీఠిక వ్రాయుచు ఇందిట్లు వ్రాసినారు.

నా వ్రాతలోని వ్యాఖ్యానమేమియు సవరించుకొను అవసరం లేదు. నేను జెయిలులోనుండి బయటపడిన తర్వాత కనుగొన్న విషయాలు నా అభిప్రాయాన్ని బలపరుస్తున్నవి.

హిందూస్థానమంతా ఒక పెద్ద బందీఖానా అయి వున్నది.

కార్యదక్షులేని జెయిలు మొహతెమీమ్ ఎవరయ్యా అంటే వైస్రాయిగారే అతనికింద అధికారులు నానా విధాలైన జెయిలు ఉద్యోగులు హిందూదేశం లోని ౪౦ కోట్లమంది మాత్రమే ఇందరి జెయిలు నివాసులని అనుకోరాదు. ఇతర జెయిలు మొహతెమీములు నిగరాణిలో ప్రపంచములోని యితర ప్రాంతములలెక్కలేని సంఖ్యలోని జనులు ఖైదులో ఉన్నారనుకోవలెను.

జెయిలులోని నిర్బంధితుడేవిధముగా ఖైదీగా ఉండునో వైయిలు పెద్దకూడా ఖైదీయే అనుకోవచ్చును. కాని ఉభయులలో కాస్త భేదమున్నది. మనకు కానని ప్రపంచ విచారకర్త అనే వాడున్నట్లయితే అతడు ప్రళయకాలమునాడు విచారించి నప్పుడు అతని నిర్ణయం జెయిలు అధికారికి వ్యతిరేకముగా ను ఖైదీలకు అనుకూలముగానూ ఉండగలదు. తన విముక్తికై బుద్ధిపూర్వకముగా అహింసా సత్యముల పై ఆధారపడిన దేశము ప్రపంచములో ఒకహిందూస్థానమే స్వాతంత్ర్యమువస్తే ఒక్క హిందూస్థానానికే కాదు. ప్రపంచానికంతా రాగలదు. జెయిలు అధికార్లకు అనగా సామ్రాజ్యవాదులకు కూడ్రపరిపాలకులకు గూడా రాగలదు

యుద్ధం అయిపోతుంది మిత్రమండలివారు గెలుస్తారు. ఇండియాను పాదాక్రాంతంగా చేసుకొని గెలిచిన గెలుపు నిలువజాలదు. ఇంకొక భయంకర యుద్ధానికిది దారి యును.లీ అహింసా సత్యముల రోనే ఇండియాకు స్వాతంత్ర్యము లభించును. మిత్రమండలి సహాయంచేస్తే [illegible] లభించును. లేకున్న కష్టాంతో సాధించిరెదుదుము.

లెవీగింజలు లేవు

జగిత్యాల ౧౦-౩-౪౫

సోమవారమునాడు జగిత్యాలతాలూకాలోని కొన్ని గ్రామములలో రాళ్లవర్షము కురియుటచే పొలములు చెడిపోయినవి. వరికోతకు వచ్చినది గనుక గింజలన్నియురాలి మంటిలో కలిసిపోయినవి. మళ్లీమొన్న శుక్రవారము తేది ౯-౩-౪౫ ఫసలీనాడు జగిత్యాల తాలూకాలోని పోతారము, రామన్నపేట, అంతర్గామ, తుంగూరు, ధర్మపురి, కొండపల్లె మల్యాల. మొదలగు గ్రామములేగాక యింకనునేక గ్రామములయందు రాళ్లవర్షము కురియుటచే రైతులకు చాలనష్టము సంభవించినది. పరిసర గ్రామముల రైతులు కొందరు జగిత్యాలకువచ్చి తహశీలు కచెహరీలో తహశీల్దారుగారికి దరఖాస్తులు సర్కారువారు "పొలములకువచ్చి పరీక్షించి లెవీ మరియు పచ్చేజ్ గల్లా మాఫీయిచ్చి మాల్గుజారీగూడా మాఫీ యివ్వవలయు" నని విన్నవించుకొన్నారు.

ఈకష్టకాలమునందు వరిచేలు చెడిపోయినవారికి చాలనష్టము కలిగి రైతులు విలపించుచున్నారు దయామయులగు ప్రభుత్వమువారు రైతులమీద దయదలచి అతిత్వరలో పొలములను పరీక్షించి మాఫీలొసంగలరని ప్రార్థించుచున్నాము.

ఒక రైతు

...

ఆంధ్ర గ్రంథాలయము

జగిత్యాల ఇంతపెద్దదాలూకా పట్టణమైనప్పటికీ గ్రంథాలయములేక పెద్దలోటుయుండెను. ఇంతకు పూర్వము గ్రంథాలయములు తెరువబడినవి. మూతవేయబడినవి, గ్రంథాలయమునకు సొంతగృహము లేకపోవుటచేత అందులోని గ్రంథములు వస్తుసామగ్రి ఎవరివెంత యుండియుండెనో వారివెంతనే యుండిపోయినవి.

౧-౩-౪౫ఫసలీ తేదీన "ఆంధ్రగ్రంథాలయము" స్థాపింపబడినది. గ్రంథాలయ స్థాపనకు ముఖ్యకారకులు స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థుల ప్రోత్సాహమే యున్నది. విద్యార్థులు ఉత్సాహముచే సేవచేయుచున్నారు. ఇంతవరకు గ్రంథాలయ [illegible]. సామగ్రి ఎవరెవరివద్ద యున్నదో వారు దయచేసి ప్రస్తుతము స్థాపించబడిన ఆంధ్రగ్రంథాలయమునకు [illegible] సహాయము చేయగోరుచున్నాము.

ఆంధ్రగ్రంథాలయకార్యకారిణి సంఘము [illegible] కొనబడినది.

అధ్యక్షులు—కాసము శివరామగుప్త
ఉపాధ్యక్షులు—శ్రీయుత రావికొండ కాశీనాథగుప్తగారు
కార్యదర్శి శ్రీయుత [illegible] గారు
[illegible] నారాయణరావుగారు
కోశాధికారి. [illegible] లక్ష్మీనారాయణగుప్తగారు
సభ్యులు ౬ గురు సభ్యులుగలరు.

"సర్వదేశాలు సమానం-సర్వజాతులు స్వతంత్రం" అని ప్రకటింపవలెను

మహాత్మాగాంధిగారి భావము

శాన్ ఫ్రాన్సిస్కోలో జరుగబోవు మిత్రరాజ్యాల మహాసభనుగురించి మహాత్మాగాంధీగారు తమ అభిప్రాయమును వెల్లడించినారు. అందలి వివరములు ముందు ప్రకటింతుము. ఇప్పుడు సంగ్రహముగా వారన్నభావమును తెలుపుతున్నాము. వారిట్లు ప్రకటించినారు.

"నిజమైన శాశ్వతమైన ప్రపంచశాంతిని స్థాపింపదలచితే యుద్ధతంత్రాలలోని తమనుగల అభినివేశమును మిత్రరాజ్యాలు వదులుకోవలెను. మరియు ప్రపంచములో అన్నిజాతులున్నూ సమానమేఅనియు స్వతంత్రమైనవనియు ప్రకటించి ఆచరించుకోవలెను. నిజమైన శాంతికోరితే భారతదేశానికి ప్రాతినిధ్యము వహించేవారు ప్రజలచే ఎన్నుకొనబడినవారే అయివుండవలెను. [illegible] వారికి ప్రతినిధులు కాజాలరు.

మహమ్మదు నిజాంగారి ప్రశస్తి

[illegible] జూపర్ హైదరాబాదు నుండి పార్సీలో [illegible] (పద్యాలు) వ్రాసిన శ్రీ మ. హు. వ. వారి [illegible] కిచ్చినారు. వాటిభావము.

"హిందూస్థానములో ఇస్లాంమతానికి [illegible] (మహనీయులైనవారా) ఇస్లాంమొక్క [illegible] పాదుషా జాఫర్ [illegible] నెట్టివేసినవారా నీవు నిజాము ఇస్లాంమయొక్క [illegible] అయినావు" మరియు [illegible] ఇమాం నీవు హిందూస్థాన [illegible] నీ పేరులో [illegible] హిందూస్థాన వ్యవస్థ నిలచియున్నది."

[illegible] వ. నిజాం ప్రభువారు [illegible] నములలో ఇట్లు ఆశీర్వాదయమిచ్చినారు.

"[illegible] వయస్సులో [illegible] [illegible] మేము [illegible] [illegible]"

యుద్ధపరిస్థితి

రూజువెల్టుగారుచనిపోయిరి వారిస్థానములో ట్రూమేన్ అనేవారు సభాపతులైరి వారిని గూర్చి పలువిధాలుగా పత్రికాలలో వ్రాసిరి కాని వారుమాత్రము రూజువెల్టు పాలిసీలో భిన్నత కలిగించెను. అదేవిధానాన్ని సాగింతును యుద్ధంలో ఏమన్న కుంటుపడదు. ఎప్పటివలెనెసాగును అనిఅన్నారు.

జర్మనీకి పశ్చిమరంగములో అమెరికా సైన్యము శీగ్ఫ్రీడ్ వలయాన్ని దాటివేసుకొని ముందుకు సాగిపోయింది ఎల్బ్అనే జర్మనీనదినిదాటినారు బర్లినుకు ౪౫ మైళ్ళ దూరములోఉన్నామని చెప్పుకుంటున్నారు.

అటురష్యావారు ముగ్గురును నియన్నాను సమీపిస్తున్నారు. ఓడర్ నదివద్ద రష్యనులు ముందు కొచ్చుకొనిపోతున్నారు. ఉత్తరంములో రష్యాను సైన్యములు బర్లినుకు ౩౦ మైళ్ళ దూరములోఉన్నవని అంటున్నారు అచ్చట రష్యావారి తోపులమ్రోతలు వినిపించే బర్లినులో వినవస్తున్నదట.

ఇటీలి పరిస్థితులలో ఇంగ్లీషు అమెరికా సైన్యాలు చాలగొప్పవిమాన దళాల సహాయము విజృంభించి జర్మను సైన్యాలను వెనుకకుపారగొట్టుతున్నది జెకోస్లావేకియా పరిస్థితిలో అమెరికాసైన్యాలు చేరినవి. ఉత్తర సముద్రతీరాలలో ఇంగ్లీషు పోలిష్ కనడా సైన్యాలు జర్మనులను మర్దించుచున్నవి. ఇంతవరకు గెలిచిన జర్మను ప్రదేశములో అప్పుడే మిత్రమండలివారు జర్మనుల విద్యను తమవశములోనికి తీసుకొన్నారు పాతికేండ్ల కొకమారు మాజనపదభూమి అనుమిలటరి విద్యతో జర్మనులు విజృంభిస్తారుకానట్టి ఆయోగుపులాట కెన్నటికిన్ని ఉండకుండావారివిద్యను సవరింపచేస్తే సరిపోతుందన్నభావం మిత్రమండలిలో వినవస్తుంది

హిట్లరు తనసేనకు కడసారి వాదు చేయమీరినాడు ఆందరు స్వాధీనాన్నాను వెనుక్కు తిరుగుదారన్న సిపాయిలకంతా పైన్ కాల్చివేయండి అని హుకుమిచ్చినాడు బాంబులవర్షాలను ఆడువారు పిల్లలు లెక్కపెట్టకుండగా యుద్ధంనుండిపోరమనే భావనగల సిపాయీలు సిగ్గులేనివారు అని అర్జిరించినారు

అటు జపాను రంగములో మిత్రసైన్యాలు టోకియో నగరముపై మరల రెండవమారులు విమానాలద్వారా బాంబుల అగ్నివర్షము కురిపించినారు. రెండవమారు వేసిన బాంబుల మూలాన లేచిన అగ్నిజ్వాలలు ౧౫౦ మైళ్ల దూరములో ఉండే పనులకు కనబడినవని చెప్పుకొంటున్నారు. బాంబులు పడుచుపగులుచూ ఉంటే ౧౦౦ మైళ్ల దూరములో ఉండేవారికి వినిపించినవట. ౪౦౦ విమానాలు పెద్ద ఎత్తునబేసిపచ్చినవట. అమెరికా సైన్యాలు టోకియోఅనే [illegible] [illegible] వచ్చినవని అంటున్నారు.

[illegible] సాగరములో ఓకినావా అనే ద్వీపముపట్ట జపానువారికిన్ని మిత్రమండలివారికిన్ని చాలాగొప్ప నౌకాయుద్ధం జరుగుచూ ఉన్నదనియు అది సామాన్యయుద్ధం కాదనియు గాలిలో నీటిలో భయంకరముగు యుద్ధం సాగుచున్నదనియు జపానువారు తెలిపినారు, బర్మాలోని అరకాన మండలములోని [illegible] అనే [illegible] జపానువారిని తరిమి ఇంగ్లీషువారు పట్టుకొన్నారట.

కులాలు ధ్వంసంకావాలె-


లేకుంటే హిందూమతం నిలువదు

మహాత్మా గాంధీగారిభావన

[illegible] గాంధీగారు [illegible] హిందుమతములోని కులాలను ఖండిచేసే విషయములో [illegible] అభిప్రాయాన్ని [illegible] విధాలుగా వాదిస్తున్నారు.

"[illegible] చేయవలసిన పనిలేదు, నా వ్రాతల అరణ్యంలో [illegible] చేయవలసి లేదు, నా అభిప్రాయమేమంటే ఇప్పటికులాలు పద్ధతికి రావులేదు. నిజమైన ధర్మానికవి అడ్డువచ్చును, హిందూమతము హిందూదేశము సజీవంగా ఉండవలెనంటే అభివృద్ధి పొందవలెనంటే కులాలు మాయమై పోవలసినదే.

క్లెయిముల శీఘ్రపరిష్కారముతో ప్రజలలో నమ్మకమెక్కువౌతుంది


THE NEW ASIATIC INSURANCE CO. LTD.
BFY 0632
The UNITED COMMERCIAL BANK LTD.
BOMBAY
Pay Mrs. Narsamma
Rupees Twenty Thousand thirty five and annas six only
Rs. 20035/6/-

జీవిత
అగ్ని
మోటార్
నావిక
మొదలైనవి
వ్యాపారములు
చేయును
ది

హైదరాబాదు 29 మార్చి 1945

డి సర్కిల్ మేనేజర్
ది న్యూ ఏష్యాటిక్ లైఫ్ ఇన్సూరెన్సు కం లి.
సికిందరా-
బాదు.

అయ్యా,

నేను నాభర్తయగు హకీం బి జనార్దనాచార్యగారు పాలసీ నెం. 1-21884, క్రింద తమజీవితమును [illegible] 1486-14-0 (ఒకవెయ్యి నాలుగువందల ఎనుబదిఆరు రూపాయల పదునాల్గు అణాలు) [illegible] ప్రీమియం మాత్రమే చెల్లించి [illegible] చనిపోయినందున మైపాలసీ క్లెయిము పూర్తిపరిష్కారముగా రు 20,035-6-0 (ఇరువై వేల ముప్పదిఅయిదు రూపాయల ఆరు అణాలు) యును ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్ పై తాము వంపిన నెం. BFY NA 0632 గలుగు చెక్కు నాకు ముట్టినది.

ఈసందర్భములో చాలా ఉదారతను ప్రదర్శించిన కంపెనీ వ్యవస్థాపకులకు నాప్రత్యేక కృతజ్ఞతలు. స్థానిక కార్యాలయ మేనేజరగు శ్రీ జి. ఆర్. మహోల్కర్గారు స్వల్పకాలములోనే క్లెయిము పరిష్కారమగుటకు తోడ్పడినందుకు వారికిగూడా నేను కృతజ్ఞురాలను.

మీకంపెనీకి సర్వశ్రేయముల నభిలషించుచున్నాను

ఇట్లు,
లేటు హకీం బి జనార్దనాచార్య
నర్సమ్మ ఎడమబొటన వ్రేలిగుర్తు

గోలకొండ పత్రిక

పార్థివ సం॥ నిజచైత్ర శు॥ ౭ గురువారము

బట్టల కరువు

భారతదేశ కామధేనువు గొడ్డుపోయినది. దరిద్రనారాయణుని భక్తులకు పొట్టకు కరువైపోయినది. తిండిలేక బెంగాలులో లక్షలుచచ్చినదికాక. ఇంకా దినం ఇద్దరు ముగ్గురు చస్తున్నట్లు వింటూనేఉన్నాము. రోగాలతో చచ్చుట సహజం. తిండికి లేక చచ్చుటకన్న మించినఘోరం మరొకటియుండదు. కాని యీ దరిద్రదేశములో చస్తూనేఉన్నారు. ఇది యిట్లుండగా మానమును కాపాడుకొనుటకుగూడ బట్టపేలికయులేక బెంగాలులో అందందు స్త్రీలు కొందరు ఆత్మహత్యలు చేసికొన్నారని పత్రికలలో వార్తలువచ్చెను. నడుమునకు చుట్టుకొనుటకై పాతచినిగిన బట్టయైనాలేక ఉరిపోసుకొని చచ్చినారని మరేదేశములోని వార్తలయినావిన్నామా? మనదేశధనికులు, ముఖ్యముగా స్త్రీలు ఈవార్తలను దీర్ఘముగా ఆలోచించవలెను. ధనికస్త్రీలు పూటకొక చీరకట్టుకొనువారు తమ ఆనందాలను తగ్గించుకొనవలసియుందురు. సూటు బూట్లతోను షేర్వానీలాగులతోను నానావేషాలతోను విలువగల డ్రెస్సులతో విభ్రాజమానులగు ధనికులున్నూ కొంచెం ఆత్మ మననంచేయుదురుగాక.

మనదేశము అయిదారువేల యేండ్ల క్రిందట ఈజిప్టుదేశమునకు వస్త్రాలను సప్లయిచేస్తూఉండెను. ఏషియా, యూరోపు, ఆఫ్రికాఖండాలతో వ్యాపారముచేసెను. ప్రత్తిని మొదట కనిపెట్టినది హిందువులే. మనదేశములో నేతకై ప్రత్యేక జాతియే యేర్పడినది. లక్షలకొలది మగ్గాలు దేశమంతా నిండినవి, ఇంటింట వడుకుతూ ఉండేవారు. అట్టిమనదేశములో ఈనాడు మానమును కాపాడుకొనుటకైనా చాలినంత బట్ట కొన్నిపల్లెలలో లేకుండాపోయినది. ఇది యేమైపోయినదంటే మనమెంతటిడున్నత కైలాసశిఖరమునుండి ఎంతటి లోతైనలోయలో పడిపోయినామో ఊహించుటకుకూడా శక్యముకాదు.

ఇతరదేశాలలో ప్రతిమనిషికి ఏడేట చాలాబట్టలు వ్యయమగును. కాని మన బీదదేశములో జనులకు ఎక్కువ కొను శక్తికూడాలేదు. అందుచేత సగటున మనిషికి ౧౫ గజాలబట్ట వ్యయమయ్యేదని లెక్కపెట్టినారు. ఇప్పుడు కొనుగోలుశక్తి యెక్కువైనందున ౨౦ గజాలవరకు వారికి తే ప్రతివానిపై ఖర్చగునని అంచనావేసినారు. ఈ అంచనా సరికాకపోవచ్చును. ధర యెక్కువైతే బట్టలు తక్కువగాకొంటారు. ఈ యుద్ధానికిపూర్వము తలా సగటున ౧౫ గజాల బట్టయికట్టుతూవచ్చినారు. ఇప్పుడు అంతకంటే ఎక్కువ అవసరం కాకపోయినా, కనీస ఇప్పుడున్నూ తలా ౧౫ గజాలు వస్త్రమనుకొనవచ్చును. ఇప్పుడు మొత్తము భారతదేశములో ౬౦౦ కోట్ల గజాలబట్టసిద్ధమవుతున్నదని లెక్కలుప్రకటించినారు. ఇందుమించు ప్రతివానికి ౧౫ గజాలబట్టలు వొరుకుతుందన్నమాట. కాని ఓటపుతో అధికమాసమన్నట్లుగా పరిమితముగా మధ్యకలిపించుకొన్నారు. మిలిటరీని కొంతభాగముతీసుకొన్నారు. ప్రభుత్వావసరములకనిమరికొంత తీసుకొన్నారు. చీనాకు స్నేహము అర్థమైన బట్టయెగుమతిచేయుచున్నారు ఆఫీదాలవని వచ్చిన రంగముతట్టు మరికొంతటట సప్లయిచేయుచున్నారు. ఈకారణాలచేత వస్త్రాలకరువు ప్రారంభమైనది. అంతటిలో వ్యవహారమాగకే మిల్లులబట్టలకు నేలదొంగస్వాములు ఏర్పడి దగ్గించినారు, అందుచేత కొన్ని మిల్లులలో కార్మికులు దొంగలేక పని ఆగిపోయెను. ఇదంతా ఇట్లుండగా చేతిమగ్గాలకు నూలు సప్లయి అగుదారముకై కంట్రోలు ఏర్పడెను. కంట్రోలు పేరుచెప్పితే నయము మాయమగుటసహజమే పోయినది. పెగా ప్రభుత్వమువారైనా సరిగా సప్లయిచేయలేకపోయిరి. ఈపరిస్థితిలో బట్టల చోరబడార్లు ఉత్పత్తియైనదంటే ఆశ్చర్యముకానేరదు.

భారతదేశములో కొందరు జనులు యీబట్టలకరవుకాని దేవుడుపంపిన ఆపత్తుకాదనీ, అవిమనిషి సృష్టించిన ఆపత్తులేఅని విశ్వసిస్తున్నారు.

ఈనెలమొదట రెవ్యూలో ఇట్లువ్రాసినారు

ప్రభుత్వంవారు ధరలు పెరుగుటను చూస్తూనేఉండినారు" తుదకు పూర్వంధరలకంటే అయిదారంతలు హెచ్చుధరతో బట్టలకంట్రోలు చేసిరి. స్టాండర్డుబట్టలనుబలవంతముగా మిల్లులలో సిద్ధంచేయించిరి. కాని చాలాభాగాన్ని తమకోటాలలో నింపుకొని బీదలకందుబాటులో లేకుండ చేసిరి. పెద్దపెద్ద ఆర్థిక వేత్తలంతా అలలకొట్టుకున్నావినకుండా ఈ బట్టలలో చాలాభాగాన్ని బయటిదేశాలకెగుమతి చేసిరి. మిల్లు బట్టలకరువేర్పడెను చేనేతబట్టలు మార్కెటులో నిండుకొనెను. తటాలున ప్రభుత్వమువ్యారు మగ్గాలపై ప్రేమముంచుకొని వచ్చెను. నూలుకంట్రోలు నేర్పాటుచేసిరి తత్ఫలితముగా మగ్గంబట్టలు కూడాకరువయ్యెను.

ఇకేముంది ఇంగ్లండులోని లాంకషైర్ బట్టలదిగుమతికి రంగభూమినంతా సిద్ధంచేసిపెట్టినారు ఇక భారతదేశపు సగ్గులపై ప్రభుత్వానికి ప్రేమవృద్ధికాగలదు లాంకషైరుబట్టలు దేశములోనికి ప్రవాహవేగంగావచ్చిపడును. సర్, హైదరీమిషనుకూడా ఇంగ్లండుకు పోయివచ్చెనుకదా! ఇది యిట్లుండగా దేశములో అహ్మదాబాదు, ఇండూర్, బెంగాలులోని చాలా మిల్లులు జనవరినెలలో నేలబొగ్గు సప్లయిలేనందున మూతబడెను. నేలబొగ్గు కరవేయుండినచో తేజరమిల్లులు మూతపడవలెనా? ఇతర మిల్లులేవిన్నీ మూతిపడలేదని ఢిల్లీశాసనసభలో సర్. హక్కుగా బొప్పగాసరి, నేలబొగ్గు బిటిషు ధనికవర్గముచేతుల్లో ఉంది. వారు దానిపై ముద్రవేసుకొనికూర్చున్నారు. హిందూస్థాని అంగ్రేజమిల్లులకు సప్లయిచేయడములో వారు పక్షపాతం చూపిస్తున్నారు....హిందూస్థానానికి ఇంగ్లీషుమిల్లుబట్ట పంపినారు. అవిబాటపట్టినవి. ఇంతలో దిగుబడని వార్తప్రకటించినారు"

మన బట్టల పరిస్థితి ఇట్లున్నది. ఇక ఖాదీయే జనులకు శరణ్యము. ఖాదీని అందరూ అవలంబించు అవసరము ఇప్పుడు గట్టిగా ఏర్పడింది. మిల్లులపై ఆధారపడరాదని స్పష్టమయినది. చేతిమగ్గాలవారు రాట్నాలవ్యాప్తినికూడా చేయుటరయిదావ్యాలంబయుండును. పడ్చాహేబుల ముస్లిగు [illegible] వారు తమ మగ్గాలకు నూలుకొరకు ర్నారాను. [illegible] మిల్లులలో [illegible] [illegible] పనిచేయలేదు. [illegible] రణమయమయుమిల్లీలీకి దర్శనానిపతి [illegible] లసియున్నారు. దేశీయులు బట్టలకరువెంతయువచ్చినదో చక్కగా గ్రహించి రాటనాలు ఖాదీ దీక్షనే పూనవలసినవారై యుందురని అభిప్రాయపడుచున్నాము.

వైతాళికుడు

ఇదివరకు మా వైతాళిక పరిషత్తు గోలకొండ పత్రిక ప్రచురించినది. అది తెలంగాణమందలి అన్ని ప్రాంతములనుండి కుప్పతిప్పలుగా మాకు ఆహ్వానములు వచ్చి పడినవి. ఇందులో ఈ షష్ఠ్యాబ్దమును అదికముగా వేదనగా నమ్మించి వచ్చిన ఆహ్వానములను క్రమములోనే ముఖ్యప్రయాణముక్ర్మప్రచారము సాగించవలెనని నిశ్చయించుకొన్నాము. వెంటనే మేమైదుగురమును పరిషత్కార్యదర్శి యొద్దకు వెళ్లి, "ఆంధ్ర సారస్వత పరిషత్తు" యొక్క చరిత్రను ఆ మూలాగ్రముగా శ్రవణము చేసి, యింటికి వచ్చి దానిని గూర్చి చక్కగా మననము చేసి, యిక బయలుదేరితిమి.

ఎక్కడికి పోయినను మేమైదుగురమును ద్రౌపదిలేని పంచపాండవులవలె పోవలసినదే. పోయి మా కార్యక్రమమును నెరవేర్చుకొని రావలసినదే. అందులో నేను-తెలియునుగదా మీకు, నేను నగా "వైతాళికుడు" దనిః-ఆహ్వానించిన గ్రామమునకు ముందుపోయి, ఆనికి మనికి యేర్పాటు చేయుచుండగా మా వాండ్లు వచ్చెదరు. మేధావి శాస్త్రి మాలో ప్రధానోపన్యాసకుడు ఇతి హాసరావు, విజ్ఞానశర్మ- ఉన్నారుగాని శాస్త్రి యొప్పుడేని యింటిమీద గాలిమళ్లివెళ్లినప్పుడు మా వాండ్లలో ఒకరు ఉపన్యాసకులై కార్యక్రమమునకు భంగము రాకుండ కాపాడు చుందురు. మా చిత్రగుప్తుడు శాస్త్రి ఉపన్యాసములను తు చ తప్పకుండ వ్రాసి నాకియ్యగా నేను గోలకొండ పత్రికకు ప్రకటనార్థము పంపుచుందును. శాస్త్రి యుపన్యాసములకు అధ్యక్షుడు లేకుండ ఉండడము ఏమంత సొగసుగ ఉండును. అని మా విజ్ఞానశర్మ నాతో అనిచూచెను కాని నేనే వలదంటిని. అధ్యక్ష నిర్ణయములో కొన్ని చిక్కు చేర్పడకపోవు. ఎంతటి మేత్తనివాడు గూడ నీవు అధ్యక్షుడవయ్యా; అని యననానే ఎక్కడలేని దర్పము చేదుకొని ఉపన్యాసకుల మీదికి [illegible] సిద్ధపడవచ్చే. ఉపన్యాసకుని భాషా పాటవమునకు ప్రవాహ సదృశ వహోవేగమునకు-విషయ [illegible] వైశద్యమునకు-నానారూపముమైనవే భావ ప్రదర్శనములతో- కంఠస్వరేతి చిత్రహస్తవిన్యాసముతో వెంట నడచిన విజ్ఞాన ప్రబోధమునకు- సభ్యులు——శ్రోతలు——ఎంతో బ్రహ్మానందపడి తలయూపుచు చిరునవ్వు దగ్గరనుంచ [illegible] చెక్కలగునట్లు నవ్వెడు నవ్వువరకు అన్నితీరుల నవ్వులను గప్పడ అప్పాధలే దాగున్నవి, భళా! వాహ్వా! మొదలగు ప్రశంసా పదములతో చెవులు చిల్లులు పడునట్లు కొట్టిన కరతాళ ధ్వనులతో అభినందించుచుండగా అనవసర- పాఠకములో పువ్వు లాగున- చేదిచేపిందన్న నోటికి చేదునాలకటగా——అంత్యోపన్యాసము పేరుతో అసలుపన్యాసమును ముక్కలక్రింద బంతిరిచి ఎవ్వరికి కనబడని నేలకులచూపి యేమో ఘనకార్యము చేసినట్లు ఆత్మశ్లాఘావదాయులైన అధ్యక్షులు నిజముగా లేని పోయిన మాత్రమున ఏమిలోపము సభలకు? అట్లుగాకుండ చెప్పవలచిన విషయముపై ఉపన్యాసకుడెంతవరకు చెప్పివిడిచెనో లేదా అతని ఉపన్యాసమునే సౌమ్యముగా రమ్యసంగ్రహించి ఆ వైభాగమును సభ్యులకు కలిగిన సదభిప్రాయమునకు సహాను చూతికి చెయువులేకుండ.-ఒకవేళ ఉపన్యాసకుడు మానవ మాత్రుడు కావున ఎక్కడనైన పొరపాటే బడినను సంశయముగాని క్రమదాక్షిణ్యాలు గాంభీర్యము తగ్గకుండ చెప్పినవారికిని విన్నవారికిని విజ్ఞాన ప్రదముగా-విమర్శించి విపక్షనాత్వమును చూపించు అధ్యక్షులు లభించుట దుర్లభముసుమా? అందుచే అమిసు త్రొక్కుట యెందులకు కాలు కాచుగలిపెందులకు అనిత్యనిష్ఠురము కంటె అని నిష్ఠురమే మేలుకాదా? అని తిన్నగా మందలింపగా మా విజ్ఞానశర్మయు నరుడదే దమిక నా హృదయమును కనిపెట్టి నవేనిపెను.

మా మొట్టమొదటి ప్రచారసభను హైద్రాబాదు సుల్తానబజారులోని శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయములో ఏర్పరుచుకొంటిమి, వాకిలవంకరలకు పముల "సుస్వాగతము కట్టబడినది." నేడిచ్చుటచే యంకాలము ౬-౩౦ గం॥కు మేధావి శాస్త్రిగారి ఉపన్యాసము: సోదర సోదరీమణులు సకాలమునకు దయచేయ ప్రార్థన అని వ్రాసిన నల్లబల్ల-బజారుప్రహరి పిట్టగోడమీద నిలువబెట్టబడినది. అంతెః ఈ నడుమ భాషానిలయములో సభ చెప్పియు జరుగుట లేదేమో, ప్రజలు పోవుటకే పెద్దప్రటగా ప్రోగైకొని వచ్చుచున్నారు: సరిమాట కాకినయుసగాగాలి బుసగా తెలిసినవారు హావ గుంపు వసుగెత్తగా వచ్చుచున్నారు! వరుసక్రమము వంచిపెట్టలేదని గానెంతముగా తమ సోదరులు విడువలేదనిగాని భీష్మించినవారెవ్వరును కనబడరు. ఏదో శుభకార్యమునకు వచ్చినట్లు పూచిన తరగేస్తుపడు. [illegible]

[illegible]

పుచ్చుకొని నాబు పంక్తదానిని పరికించి చూచి ఫెవది విడిచి బహిర్ద్వారము వైపు తన్నత్రిప్పినవాడును లేకపోలేదు,

ఆసమయమున సభ ప్రారంభమయ్యెను. మా ఇతిహాసరావు హెచ్చరికమీద సభ్యులొక్కరోసరగ పెద్దగొంతువలె ముందునకు సాగి కూర్చుండిరి. పైన గ్యాలరీమీద ఆకాశమున అమర్త్య భామినుల వలె సోదరీ మణులు వ్రేళ్ళనందున వ్రేళ్ళమిడినట్లు ఇటుకమీద నిటుక పేర్చినట్లు- పాపము? చంటిపిల్లలతో- ఎద పిల్లలతో- ఎత్తు పిల్లలతో- గదుముకొని కూర్చుండిరి, ఇవతలి ఎలెక్ట్రిక్కు పంఖా గాలిపు-తమ దగ్గరకు చేరకవారితో బయలుదేరిన అప్పుడప్పుడు ఏమని చెప్పెను. ఊపిరాడక బిడ్డల యేడ్పులు ఉబుకుక పోవక యువతుల అన్యోన్య కౌటుంబిక సంభాషణములు గ్యాలరీ నంతటికిని శబ్దబ్రహ్మమయముగ జేసివైచెను.

క్రింద మా చిత్రగుప్తుడు- క్రిస్కెర కంఠము వావిడీః-లేచి సన్నులర మోడ్చి ప్రార్థనపేర పరిషద్గీతము నిట్లు గానము చేసెను. వాడు ముద్దులు మూటగట్టునట్లుగా పాడుచుండగా క్రింద కూర్చున్న వారిలో నొకరు అది మోహన రాగమని ఆదితాళమనియు నమో హిందుమాతా వలె నడుచుచున్నదనియు ప్రక్క కూర్చువానిచెవిలో దోమ సంగీతము ధోరణిలో చెప్పి తన రాగలయ పరిజ్ఞానమును వెల్లడించెను. ఆ గీతమిది.

ఆంధ్ర సారస్వతపరిష-న్మాతకు,
ధీరోదాత్తకు, జై.
౧. సాహిత్య-చరిత-విజ్ఞాన-కళలు
చతుర్ముఖములై సౌరు గులుకఁగా?
"సత్యమ్-శివమ్ సుందర"మనుమంత్రము
చక్కని మకుటముగాగల, ఆంధ్ర॥సా॥
౨. ఆయువిధములగు సారస్వత పరీ
క్షారంభములే మణిహారములుగః
బాల-ప్రజా-పండిత సారస్వత
పాయస పాత్రలు చేగల ఆంధ్ర॥సా॥
౩. ఎనుబది లక్షలు మించిన ఆంధ్రుల
హృదయరత్న సింహాసన మండన
మన ప్రభువు కృప ఛత్రముగా;
వినుతిగాన్న జగదీశ్వరి ఆంధ్ర॥సా॥

గీతము పాడుచున్నంతసేపు. ఏ విధమైన నిశ్శబ్దత్వమును లేక. ప్రక్కవెనుకలవారి చెవులు గొణుగుచు, వింతనవ్వులు నవ్వుచు, ప్రార్థనావాతావరణమునకు భంగము కల్గించుచు, చక్రమువలె తిరిగిపోవుచు, ముందు కూర్చున్న పెద్దమనుష్యులు మా మేధావిశాస్త్రి లేచి గొంతుక సవరించుకొని "సోదరులారా సోదరీమణులారా," యని అంతేవేయు వేళకు-చప్పన ప్రమానుపదిలేక చిత్తముతో అభిముఖులైకూర్చుండిరి. అప్పుడు మేధావిశాస్త్రి యిట్లునవ్యరించెను.

సోదరీమణులారా, సోదరులారా,

"మీయందరికిని వైతాళిక సమితిపక్షమునను. నిజాంరాష్ట్ర సారస్వత పరిషత్తు పక్షమునను నమోవాకములు.

మా చిత్రగుప్తుడు పాడిన పరిషద్గీతమును మీ రెల్లరును చక్కగా విన్నారు. ఓపికతో, శ్రద్ధలో విన్న మీ హృదయము లిప్పుడెంత పులకించినవో నేను వేరుగా చెప్పుటందుకు? పాట పాడినంతసేపు మీ అర్ధనిమీలిత నేత్రములకు. "ఆంధ్రసారస్వత పరిషన్మాత" యెట్లు సాక్షాత్కరించెనో వివరించుటెందులకు? ఆ"ధీరోదాత్త"కు మీ మధుహృదయము లెట్లు "జై" శబ్దములతో ప్రతిధ్వనించినవో, మీ ముఖవికాసలు చెప్పుచునే యున్నవే. మరేకాదు, నే ఈ గీతమును మననిజాంరాష్ట్రమందలి యువతి యొక్క బాలవారు-ప్రజను కర్తవ్యముగా పెట్టుకొని, తాము నిర్వహించు సారస్వత సమావేశము లన్నిటిలో బహుమానముగా వాడి పరిషన్మాతనారాధించుచు మరొకసారి మీ మనోనేత్రములతో దర్శించుడు భవ్యమూర్తి సాహిత్యము, చరిత్ర, విజ్ఞానము, కళ, ఇవి యామెను చతుర్ముఖములు? సరిగా చూచుచున్నారా? సత్యం-శివం-సుందరమ్మను మంత్ర మామెకు రత్న కిరీటము. [illegible] చూడగానికి అదివ్య ప్రభావా [illegible] వ్రేలాడుచున్న మణిహారములు కనబడుచున్నవా మీకు అవి సారస్వత పరీక్షారంభములట [illegible] నొడివియున్నది సానముని విద్యావ్యాప్తమునకు సోపాన ప్రేరణము [illegible] [illegible]

[illegible]

హై: ఆంధ్రసారస్వత పరిషత్తు [illegible]

ఆంధ్రసారస్వతపరిషత్తు హైద్రాబాదులో [illegible] [illegible]

అభిమానప్రపంచమును ఏకముగా మిళితమై పరిషత్తును సారస్వత సౌవర్ణస్ధ తేలించి లాలించుచున్న.

పరిషత్తు యొక్క ప్రధానోద్దేశమిది ఆంధ్రులందరును ఆంధ్రభాషలో పండితులు కావలయును. అంధ్రసారస్వతమును చదువవలయును ఆంధ్రసంస్కృతి నలవరచుకొనవలయును. ఆంధ్రసభ్యతను మరల సాధింపవలయును మనపెద్దలు మనకిచ్చిపోయిన సారస్వత నిక్షేపమును రక్షించుకొనవలయును. ఇతరసారస్వతములలోని విలక్షణత్వమునూడ మనసారస్వతములోని కనుపరించు యభివృద్ధిచేయవలయును మనసారస్వతములోని విశిష్టతను ఇతరదేశీయులకు అద్భుతముగా వెల్లడింపవలయును ఇంతటిపనియే యొక్కవ్యక్తినైనను సాధింపగల్గునామటి ఆందుకొరకై సారస్వతాభిమానులు ఒక్కపరిషత్తుగా ఏర్పడి పైఘనకార్యమునకు పూనియున్నారు రాయులు దానినెంతయుకనుల గప్పనికొనియున్నారు.

పై యుద్దేశమును సాధించుటకు పరిషత్తు కొన్ని సాధనముల నవలంబింపదలచినది. ప్రజలలో భాషాభిమానము పెంపొందించుటకుగాను, పరీక్ష వ్యాయముతో వారిచే నిర్బంధముగ నైనను కొన్ని తెలుగు గ్రంథములను చదివింప నెంచినది, ఈనాడు పరిషత్తు పరీక్షలకు ప్రజలెట్లు ఎగబడుచున్నారో, కార్యాలయమునకు వచ్చి చూచినవారికి, తెలియును. జిల్లాలలోనికి పోయి పరిషత్తునుగూర్చి యెవరినైనను పల్లెత్తి పలుకరించినవారికి తెలియును. జిల్లాలలో జ్ఞాన తృష్ణ ఆత్మాభిమానము, మాతృభాషాభిరుచి యెట్లు దినదిన ప్రవర్థమానముగ నున్నదో పత్రికలను పఠించినవారికి తెలియును.

పరిషత్తు కేంద్రసమితి కార్యాలయమును హైద్రాబాదులో నెలకొల్పుకొని, తన ప్రభావమును జిల్లాలలో వ్యాపింపచేసికొనుచున్నది, ఇప్పటికి రాష్ట్రమున ౨౦ శాఖ లేర్పడి, పరిషత్సందేశము నెప్పటికప్పుడు ప్రజల కందజేయుచున్నవి. జిల్లాలలోని కార్యకర్తలు అందటికంటె ఆ సహాయ కూరులు, గప్పున ముందు తప్పున చల్లారిపోవు ఉద్రేకమువారు కారు, నింకతగల్గి నిరాతంబరమైన ఉత్సాహము గలవారు, పరిషత్తుపై ఈగనైన వ్రాలనిచ్చరనుకొన్నారా? అట్టివారనే, నమ్ము, విరుడు "రాష్ట్రీయాంధ్ర సారస్వత సప్తాహము"ను చేయించినది: నడుమనడుమ కవి సమ్మేళనములేమి, గాయక సమ్మేళనములేమి, ఉపన్యాస సభలేమి, యెన్నో నిర్ణయించుకొని సారస్వతాభిరుచి పెంపుచేయుచున్నవి. ఒక దీపమునుండి యింకొక దీపమును వెలిగించినట్లు రాష్ట్రమున ఏర్పడిన ఒక శాఖ మరొక శాఖను నెలకొల్పుచు, పరిషత్తు ప్రాబల్యమునెంతో విశాలపఱుచుచున్నవి.

పరిషత్తు ప్రచురణ శాఖను నిర్మించి. దానిద్వారమున బాల-ప్రజా-పండిత సారస్వతములను ప్రచురింపదలచుకొన్నది. కుబేరులు పరుగులో సంబరాలేలు నడకలోనే కార్యవిజయ మిమిడియున్నదని మీకు తెలియనిది కాదుగదా, ఇప్పుడు "ఆంధ్రుల చరిత్రమును నూరుపుటలలో సులభశైలిలో వ్రాయించి ప్రజాసారస్వత పక్షమున ప్రకటించినది, గ్రంథములనుకొని చదువవలెనని ఆంధ్రులందరిపైనున్న అపవాదు వీడిపోవునట్లుగా ఆ గ్రంథమును మీరు దయ తప్పక కొనిచదువ దగునని సవినయముగా మిమ్ములను ప్రార్థించుచున్నాను,

ఈ యేడు క్రొత్తగా పరిషత్తుపక్షమున గ్రంథాలయశాఖకూడ తీయబడినది. మన రాష్ట్రమున ఇంచుమించు రెండువందల గ్రంథాలయములున్నవని వినికిడి- వానిని గ్రంథాలయ శాఖను బలపరచుటకు ఎక్కువ చురుకుతనముతో అక్షరాస్యతావ్యాప్తికి ప్రయత్నించునట్లు ప్రోత్సహించవచ్చును. ఈ శ్రీకృష్ణదేవ రాయాంధ్ర భాషానిలయము రాష్ట్రీయ గ్రంథాలయములన్నిటికి శిరోభూషణముగదా [సభలో కరతాళములు] అందుచే ఈ గ్రంథాలయమునకే గ్రంథాలయములకు శిక్షణ విషయమున మాతృభిక్ష కొనుకట న్యాయము.

ఈవిషయమునకే పరిషత్కార్యదర్శి దీర్ఘముగా ఆలోచించుచున్నట్లున్నాడు ప్రవేశపరీక్షలలో గ్రంథాలయుని విషయము నైచ్ఛికముగా దీసికొని ఉత్తీర్ణులయినవారి కే గ్రంథాలయము అనుభవశిక్షణ మిచ్చుటకు అర్హమైనది ఈగ్రంథాలయ నిర్వాహకులు గూడ ఈవిషయమున పరిషత్తుతో చేతులు కలిపి పని చేయుటకు సిద్ధముగా నున్నారనియు నాకు తెలియవచ్చినది ఇదియెంతయు ప్రశంసనీయమైన యంశము.

మన ఆంధ్రసారస్వత పరిషత్తు ఇట్టియుదాత్తమైన ఆదర్శములను పెట్టుకొని యిట్టిసాధనములతో వానిని కార్యరూపమున నిర్వహించుచుండగా ఎవ్వరో పుణ్యాత్ములు [illegible] ఇది "పద్దరాటకేయుసంస్థ" అనునెవి వార్త పుట్టించి విరుద్ధప్రచారమునకు పూనుకొన్నారట అది తెలిసినప్పటినుండియు పరిషత్కార్యదర్శి మెంతోకద్ద వహించి యీవిషయమును [illegible] [illegible]

[illegible]

[వచ్చే సంచిక చూడుడు]

ABL.

పీపల ఆకలి చల్లార్పు

... ప్రస్తుత కాల పరిస్థితులందు "...రామచంద్ర" యను ... ప్రతి ఆమావాస్య నాడు ... శ్రీయుత ... వెంకట ... ద్రవ్యముగాని ... పరిశ్రమలను ... వాటికి ... చేసి ... గ్రహించవలయును.

పీద ప్రతి అమావాస్యనాడు ... లేక, పెసలో ... గటకో లేక ... సుధాపుతీరను.

ఎంత ధనమున్న నేమి? ... "నాకు ... ఉండి లేదు." అను వారికి స్వయంగా ... త్రాగించుచు ... "ఇతని కడుపు చల్లగుండు..." అను దీవెనల సార్థక్యపరచి ధనాభివృద్ధి ... సత్కృత కార్యాచరణను ప్రోత్సహించుచు... గూడ నీ ... కలుగజేయు గాతయని యీ మాధవుని ప్రార్థించుచున్నారము.

ఇట్లు
శ్రీ వైష్ణవ విద్యార్థిసంఘ
సహాయకార్యదర్శి
బి. కృష్ణమాచార్యులు

... ఆంధ్రమహాసభకు ఆహ్వాన సంఘమువారు ... రూపాయల వసూలు చేసినారు. ఈ వారము మధిర తాలూకాలోనే ఎక్కువ వసూలు చేసినారు.

... పర్యటనద్వారా ... పంపవచ్చును.

+ + +

జాతీయవారము గురించి ... జాతీయ ... మనం ... స్థానములో ... జాతీయ ...

వెత్రి వెంగళప్పకపిలె

నారాయణ— పిచ్చ.

[illegible]

ఖమ్మం మహాసభ తీర్మానాలు

ఖమ్మంలో ఏప్రిల్ ... తేదీలయందు జరిగిన మహాసభ తీర్మానాలను ... [illegible]

ఇంకొక రాజీనామా

శ్రీ

ఖమ్మంమెట్టు ...

ఆంధ్రమహాసభ అహ్వానసంఘ కార్యదర్శిగారికి.

ఆర్యా,

ది ...తెలంగాణపత్రికలో మహాసభ వుప సంఘాలలో ఒకదానిలో నన్ను సంప్రతించకుండానే సభ్యునిగా యెన్నుకున్నట్లు వ్రాసినారు. నేను మది కొండలో జరిగిన ఆంధ్రమహాసభయందు సంపూర్ణ విశ్వాసము సానుభూతి కలవాడను. ఖమ్మంపట్టణ కమిటీ అధ్యక్షుడననికూడా తెలిపి నాయునన్ను వుప సంఘములో సభ్యునిగా యెన్నుకోవడంలో అర్థం నాకు బోధపడుటలేదు. నావద్దకువచ్చిన మిత్రులతో నాకుగల వ్యక్తిగతమైన మైత్రివల్ల కల్పించుచ్చుటకు అంగీకరించితిని. తమవ్యవస్థలో నాకు యెటిసాను భూతి లేదుగాన ఆసభ్యత్వమునుంచి నాపేరు తొలగించగలరు.

అక్షయలింగం గుప్త
పురపాలకం

ఇంకొక రాజీనామా

శ్రీ

మధిర ...

మ. రా. శ్రీ ఆంధ్రమహాసభ(కమ్యూనిష్టుపార్టీ) మధిర తాలూకా కార్యదర్శిగారికి.

ఆర్యా,

ఖమ్మంమెట్టులో జరుగబోవు ... వ ఆంధ్రమహాసభకు నన్ను ఒక ప్రతినిధిగా ఎన్నుకొనియుంటిరి. కాని ... వ ఆంధ్రమహాసభ లోగా మదికొండ గ్రామములో జరిగియుండెను. ఆంధ్రుల పూర్వపు సంస్కృతిని పునర్నిర్మాణమొనర్చ నిజమైన ఆంధ్రజాతియొక్క పునాదులపై నిర్మింపబడినది. మదికొండలో జరిగిన మహాసభయేకాని రెండవది కాజాలదు. ఇతరదేశ సంస్కృతికి చేయూత నిచ్చు సహాయముతో బయటికిరాలేక ఆంధ్రమహాసభను మునుగుచేసుకున్న సమర్థతలేని కృత్రిమ సంస్థగా నా అభిప్రాయము. ఇకముందు జరుగబోవు మీఆంధ్రమహాసభలో నేనుండజాలక నాప్రాతినిధ్యమునకు రాజీనామా ఇస్తున్నాను. కాబట్టి అంగీకరింపగోరుచున్నాను.

ఇట్లు
యస్. సీతారామయ్యగుప్త

మ. రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి.

అనంతరామయ్య గుప్త నమస్కారములు. మహాశయా? ప్రస్తుతమొకసందేహము తెలుసుకొనవలసి వచ్చినది. దయతో వెంటనే తెలుపు ... [illegible]

ఇట్లు
అనంతరామగుప్త

వందే మాతరమైన సంబంధ ... [illegible]

రెడ్డిహాస్టలు రజతోత్సవమునకు విరాళము

...౦౦ మహారాజశ్రీ మంత్రి రాజా ... వెంకట నరసింగరావుగారు ... సిరిసిల్లవారు రెడ్డిహాస్టలును అనుగ్రహిస్తూ ... కార్యనిర్వాహకవర్గము వారు శ్రీవారి యెడ కృతజ్ఞతా బద్ధులైయున్నారు.

పింగళి జగన్మోహనరెడ్డి
కార్యదర్శి

నిజాం రాష్ట్ర ఆర్య సమ్మేళనము

చతుర్థ సమావేశము

ఈ ఏప్రెల్ ... తేదీలలో గుల్బర్గాలో పైసమావేశము శ్రీ రాజా నారాయణలాల్ పిత్తీగారి అధ్యక్షతలో జరుగును. ప్రారంభోత్సవము సంయుక్త ప్రాంతముల అసెంబ్లీ స్పీకరు అగు శ్రీ ఘనశ్యామ సింహగుప్త గారిచే జరుపబడును. ఈ సమావేశమునకు ప్రసిద్ధ ఆర్యవిద్వాంసులు విచ్చేసి తమ అమూల్యమగు ఉపన్యాసములొసంగుదురు.

ఇట్టి అపూర్వావకాశమును జారవిడువక మహాజనులెల్లరు పైసమావేశమునకు అధికాధికముగవచ్చి లాభము పొందుదురుగాక. ఈ సమావేశములో మధ్యమధ్యన ఈక్రింది సమ్మేళనము జరుగును.

[illegible]

[illegible]

హైదరాబాదులో ఖ్యాతి గాంచిన

ఒక మెడికల్ ఆఫీసర్ అభిప్రాయము

[illegible]

నేటిరాత్రి

దశావతారములు

ఆధ్యాత్మిక నృత్యములతో నిండియున్న

గొప్ప పౌరాణిక చిత్రము

ఇందులో శ్రీ మహావిష్ణువు ... [illegible]

ఆగ్నేస్ టాకీసు

లాల్ దర్వాజా

A... ...lkies Lal... ...ja

Khan and sol

ఖరీకెత్తనం ఖరీకొండ గాంధీగారి హితవు

[illegible]

అమెరికాలో యంత్రశిక్షణ

న్యూయార్కు నగరంలో ఆరు సంవత్సరాల క్రిందట ప్రోంఫెస్ట్ హైస్కూలు స్థాపించినారు. ఇందులో ౧౩ నుండి ౧౮ ఏండ్ల వయస్సుగల పిల్లలు వారి అభిరుచినిబట్టి, పరిశ్రమలు, వృత్తి విద్యలు, యంత్రశిక్షణ, రసాయనిక విజ్ఞానము నేర్పబడుచుండును. పై చిత్రములో విద్యార్థులు గేరులను గురించి నేర్చుకొనుచున్నారు.

[USOW]

వైతాళికుడు

[౧వ పేజీ తరువాయి]

మగు సౌరాష్ట్రములో అహమన్ని యని ముందునకు వచ్చి పరిషత్తును పదికాలములవాటు ప్రాణగంధీరముగా బ్రతికించుకొని ఏకస్వామ్య నభ్యంతీర యన్నట్లు దాని వలని మహోలాభము. నందరికి పంచియిచ్చుటకు సోదరులారా! నొంచీసముగా మీరు పూనుకోవలసియున్నది.

రెండవ ఆహ్వానము మూడు మహాబూబునగరం నుండివచ్చినది. ఏమైన ఈ సారి మేమచ్చట మా కార్యక్రమమును సాగించుచుని మనవి చేయుచు, విరమించుచున్నాము. అంటితో సభ సమాప్త మయ్యెను అని మేధావిశాస్త్రి ప్రకటించెను.

సత్యం - శివం - సుందరమ్

మొన్న నేను ...

... పుస్తకములు

గ్రంథము

... 3-0-0

[illegible]

[USOWI]

To Let

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Vol 19 No 94

Published on every Monday and Thursday, Hyderabad-Dn

10 - 4 - 45

నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ

స్థాయిసంఘ పత్రిక నెం౧

కౌలుదార్ల రక్షణ శాసనము

మహా ఘనత వహించిన నిజాం ప్రభువరేణ్యులవారు.

కవులుదార్ల రక్షణ శాసనమును అంగీకరించినారు.

ఈ శాసనము కొలది రోజులలోనే అమలులోనికి రాగలదు ఈ శాసనము రాష్ట్రమంతటికి ఒకేసారి అమలులోనికి వచ్చునది లేక కొన్ని ప్రాంతములకు మాత్రమే అమలులోనికి వచ్చునదీ ప్రభుత్వమువారు వేరు ప్రకటనల ద్వారా ముందు నిర్ణయింతురు ఈ శాసనము వలన ఖాల్సాయిలాకా కవులుదార్లవలె జాగీర్లలోని కౌలుదార్లు కూడా రక్షణ పొందగలరు.

ఈ శాసనము బొంబాయి రాష్ట్రము యొక్క ౧౯౩౯ సంవత్సరపు కవులుదార్ల రక్షణ శాసనమును పోలియున్నది బొంబాయి రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వమువారు అధికారములో నున్నప్పుడు యీ శాసన ...

[illegible]

(౧)–(౯) [illegible]

రైతులు కౌలుదార్ల రక్షణ శాసనములో ముఖ్యాంశములు

[illegible]

(౧౦)–(౧౪) [illegible]

ఇట్లు

హైదరాబాదు.–నారాయణగూడ

౧౫-౦-౪౫

జమలాపురం కేశవరావు

వేములపల్లి శ్రీకృష్ణరావు

స్థాయిసంఘ కార్యదర్శులు

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

పన్నెండవ మహాసభలో అంగీకరింపబడిన

తీర్మానములు

నిర్మాణకార్యక్రమము

గ్రామీణ ప్రజల నైతిక వైజ్ఞానిక శక్తులను పెంపొందింపజేసి మహాసభాశయములను సిద్ధింపజేసుకొనుటకు ఈ మహాసభ ప్రజలను ఈ క్రింది కార్యక్రమము ఆచరింప వలసినదిగా కోరుచున్నది.

౧. విద్యార్థుల (మేథావుల) రాజకీయ చైతన్యము లను పెంపొందించుకొని ప్రజలలోని నిరక్షరాస్యతను తొలగించి వారిలో రాజకీయ చైతన్యమును ...

[illegible]

నిర్మాణ విధానంలో బాలనంద ... అఖిలరాష్ట్ర ... వర్తించునైన ఉద్యమము నిర్మించి ... చుటకు కేంద్ర సంస్థ లేనిలోపము ఈ ప్రాంతము మహాసభ గుర్తించినది. ... ఈ మహాసభ స్థాయి సంఘమునకు అధికారమిచ్చుచున్నది.

వైద్య, పారిశుద్ధ్య తీర్మానము

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Press. Editor. S. Prathapa Reddy, B.A.B.L.